Andhra Jyothy Dt- 13/05/16



బేగంపేటలో పరిశీలిస్తున్న మహేందర్‌రెడ్డి, ఎన్వీఎస్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి

# బేగంపేట ట్రాఫిక్ కష్టాలకు కేటీఆర్ చెక్

## హెచ్ఎంఆర్, ఎల్అండ్‌టీ, జీహెచ్ఎంసీ, పోలీసులకు మంత్రి సూచనలు

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: మెట్రో పనులు మొదలైనప్పటి నుంచి బేగంపేటరోడ్డులోకి వెళ్లాలంటేనే వాహనదారులు హడలిపోతున్నారు. ముఖ్యంగా రసూల్‌పుర జంక్షన్‌లో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ఈఅంశాన్ని సమీక్షించిన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ చెక్ పెట్టనున్నారు. ముఖ్యమైన సూచనలు చేసి వెంటనే మార్పులు చేయాలని ఆదేశాలిచ్చారు. దానికనుగుణంగా హెచ్ఎంఆర్ ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ బి.జనార్దన్‌రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి బృందం గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించి మంత్రి సూచనల అమలుపై అధికారులకు ఆదేశాలిచ్చారు.

**ఇచ్చిన సూచనలు...**

- హెచ్ఎంఆర్ఎల్ కార్పొరేట్ కొత్త కార్యాలయం సమీపంలో తాత్కాలిక బైపాస్‌ను ఏర్పాటు చేయడం. ఎల్ అండ్ టీ ఇంజినీర్లతో తక్షణమే ఈ పని చేపట్టి ట్రాఫిక్ సమస్యలను అధిగమించడం.
- ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో మినిస్టర్ రోడ్డులోకి వెళ్లే రైట్ టర్న్‌ను అనుమతి ఇవ్వకుండా చేయడం
- పారడైస్, రసూల్‌పుర జంక్షన్లలో మ్యాన్‌హోళ్ల వల్ల దెబ్బతిన్న రోడ్డును జీహెచ్ఎంసీ, వాటర్‌బోర్డులు వెంటనే మరమ్మతులు చేయడం. దాంతోపాటు రోడ్డు ప్యాచ్‌వర్క్‌లను కూడా త్వరగా పూర్తిచేయడం
- మినిస్టర్ రోడ్డు నుంచి వచ్చే ట్రాఫిక్ వల్ల బేగంపేట రోడ్డులో ప్రతిబంధకాలు ఏర్పడకుండా నియంత్రకాలతో క్రమ పద్ధతిలో వెళ్లేలా చేయడం.
- రద్దీ సమయాల్లో ఎల్ అండ్ టీ మెట్రో ఎక్కువ మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను నియమించడం. దానితో పాటు ట్రాఫిక్, హెచ్ఎంఆర్ఎల్ పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ పరిస్థితిని సమీక్షించడం.
- ముఖ్యమైన పాయింట్లలో ట్రాఫిక్ డైవర్షన్ బోర్డులను ఎల్అండ్ టీ మెట్రో ఏర్పాటు చేయడం. బారికేడ్లను కూడా అవసరమైన చోట్ల ఉపయోగించడం. మెట్రో పనులైతే వాటిని తొలిగించి కొత్త ప్రాంతాలకు మార్చడం.